క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



పెర్కిట్: ఆలూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం క్యాలెండర్‌ను చైర్మన్ తంబూర్ శ్రీనివాస్ శుక్రవారం ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, డైరెక్టర్లు కల్లెం భోజా రెడ్డి, సాయారెడ్డి, బార్ల సంతోష్ రెడ్డి, ఇంగు గోవర్ధన్, సింగిడి మల్లుబాయి, ప్రమోద్ కుమార్, ఆరే రాజేశ్వర్, వెల్మ నర్సారెడ్డి, కట్ట నర్సయ్య, గొల్ల గంగాధర్, లసుంబాయి పాల్గొన్నారు.

'ఆన్‌లైన్ నమోదు' పరిశీలన

నవీపేట: మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కాలేజీ, ఎంపీడీవో, జీపీ కార్యాలయాల్లో కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను నిజామాబాద్ డీఎల్‌పీవో నాగరాజు శుక్రవారం పరిశీలించారు. పకడ్బందీగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, తహసీల్దార్ ధన్వాల్ ఉన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



రుద్రూర్: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోటగిరి ఉమ్మడి మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ సూచించారు. పోతంగల్ మండలం హంగర్గా, కారేగాం గ్రామాల్లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. బీపీఎల్ కుటుంబాలు ఆయుష్మాన్ భారత్ కార్డులను తీసుకోవాలన్నారు. జన ఔషధి షాపులో తక్కువ ధరకు మందులు లభిస్తాయని వివరించారు. ఎంపీవో మారుతి, కేవీకే శాస్త్రవేత్త శ్రీలక్ష్మి, ఈజీఎస్ ఏపీవో గంగారాం, ఏఈవో సుప్రియ పాల్గొన్నారు.

చైనా మాంజా విక్రయిస్తే చర్యలు



కమ్మర్‌పల్లి: చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం కమ్మర్‌పల్లిలోని కిరాణా దుకాణాలు, పతంగుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. చైనా మాంజా దారంతో మనుషులు, పక్షులకు ప్రాణహాని ఉందన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి



బోధన్: ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అర్హులకు సత్వరమే అందించాలని టీడీపీ నాయకులు కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. దేగాం యాదగిరిగౌడ్, హన్మంత్ రావు, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సచిన్‌పటేల్, భాస్కర్, సాయిబాబా పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు



రెంజల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని బాగేపల్లిలో బాలికలకు సర్పంచ్ పాముల సాయిలు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

మామిడిపల్లిలో..



పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు ఖాందేష్ సుదర్శన్, నంద కిశోర్ బహుమతులను అందజేశారు. కౌన్సిలర్ ఖాందేష్ సంగీత శ్రీనివాస్, గుజరాతి ప్రకాష్, జెస్సు అనిల్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఖలీల్‌వాడి: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, శారీరకంగా ధృఢత్వం ఏర్పడుతుందని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. నగరంలోని ఎన్ఆర్ భవన్‌లో శుక్రవారం పీడీఎస్‌యూ, పీవైఎల్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో మహిళలు, యువతులకు క్రీడలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

ఘనంగా వివేకానంద జయంతి



కల్లూర్కి గ్రామంలో ..



దూపల్లిలో రక్తదానం చేస్తున్న యువకులు



గోవూరులో..



డొంకేశ్వర్ బీజేపీ కార్యాలయంలో..



అడవి మామిడిపల్లిలో వివేకానంద చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: స్వామి వివేకానంద జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని గ్రామాలు, పట్టణాల్లో వివేకానంద విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు, యువకులు నివాళులు అర్పించారు. పలు గ్రామాల్లో యువకులు రక్తదానం చేశారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీలు నిర్వహించారు. విద్యార్థులకు ఆటలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. వక్తలు మాట్లాడుతూ.. యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.



బోధన్ అంబేడ్కర్ చౌరస్తాలో..



బాల్కొండలో నవయువ సేవాసమితి సభ్యులు



మంగళ్‌పహాడ్ చౌరస్తాలో..



ఆలూర్‌లో ..



ఆర్మూర్‌లో బీజేపీ నాయకులు



నందిపేటలో యువజన సంఘాల సభ్యులు

చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఏసీపీ కిరణ్‌కుమార్

ఆర్మూర్‌టౌన్: వీడీసీలు గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలే కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని ఆర్మూర్ ఇన్‌చార్జి ఏసీపీ కిరణ్ కుమార్ సూచించారు. ఆలూర్ మండలం దేగాంలో ఇటీవల దొంగతనం చేశాడనే అభియోగంతో వ్యక్తిని నిర్బంధించిన విషయంలో వీడీసీ సభ్యులపై కేసు నమోదైంది. అసలు నేరస్తుని పక్కన పెట్టి తమపై కేసులు నమోదు చేయడంపై దేగాం వీడీసీ సభ్యులు గ్రామస్తులతో కలిసి శుక్రవారం ఆర్మూర్ పట్టణానికి తరలివచ్చారు. విషయం తెలుసుకున్న ఇన్‌చార్జి ఏసీపీ కిరణ్ కుమార్, ఎస్‌హెచ్‌వో సురేశ్ బాబు దేగాం గ్రామస్తులను సముదాయించే ప్రయత్నం చేశారు. నేరస్తులను పట్టుకుని పోలీసులకు అప్పగించాలే తప్పా శిక్షించడం, జరిమానాలు విధించడం వంటివి చేస్తే నేరస్తులు అవుతారని ఏసీపీ వివరించారు. నేరస్తులను శిక్షించాడానికి న్యాయవ్యవస్థ ఉందని ఎవరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి పనులు కొనసాగించాలి





అక్లూర్‌లో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, తడపాకల్‌లో సబ్ సెంటర్‌ను..

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

బాల్కొండ/వేల్పూర్: గత ప్రభుత్వం మంజూరు చేసి ప్రొసీడింగ్‌లు ఇచ్చిన అభివృద్ధి పనులను నిలిపి వేయకుండా కొనసాగించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కోరారు. బాల్కొండ మండలం నాగాపూర్, వేల్పూర్ మండలంఅక్లూర్‌లో నూతన జీపీ భవనాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వం అనేక పనుల కోసం నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రజలకు అవసరమైన అలాంటి పనులను ప్రస్తుత ప్రభుత్వం ముందుకు సాగించాలన్నారు. స్థానిక అధికార పార్టీ నాయకులు ఆ పనులు కొనసాగించేలా చూడాలని, పనుల క్రెడిట్ కూడా వారు తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో జయసుధ, డీఎల్పీవో శ్రీనివాస్, ఎంపీపీ లావణ్య, జెడ్పీటీసీ దాసరి లావణ్య, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, ఎంపీటీసీ నారాయణ, సర్పంచ్ పెంటు పెద్ద లింబన్న, బద్దం ప్రవీణ్‌రెడ్డి, నాగధర్‌రెడ్డి, రేగుల్ల రాములు పాల్గొన్నారు.

మోర్తాడ్: ఏర్గట్ల మండలం తడపాకల్, నాగేంద్రనగర్‌లలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. తడపాకల్‌లో సబ్ సెంటర్, నాగేంద్రనగర్‌లో పంచాయతీ భవనాలను ప్రా రంభించారు. ఎంపీపీ కొలిప్యాక ఉపేంద్ర, జెడ్పీటీసీ గుల్లె రాజేశ్వర్, సర్పంచ్‌లు పత్తిరెడ్డి ప్రకాష్, మంజుల, నాయకులు బాలాజీగౌడ్, రాజాపూర్ణానందం పాల్గొన్నారు.

అసంపూర్తి రోడ్డుతో అవస్థలు

- నిలిచిపోయిన కోమన్‌పల్లి – చిట్టాపూర్ రోడ్డు పనులు
- వాహనాల రాకపోకలతో పంటలపై పడుతున్న దుమ్ము
- దుమ్ము లేవకుండా రోడ్డుపై నిత్యం నీరు పడుతున్న రైతులు



దుమ్ము లేవకుండా రోడ్డుపై నీరు పడుతున్న దృశ్యం

పెర్కిట్: అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులతో రైతులు అవస్థలు పడుతున్నారు. కంకర, డస్ట్ వేసి వదిలేయడంతో వాహనాలు రాకపోకలు సాగించినప్పుడు దుమ్ము లేసి పంటలపై పడుతోంది. దీంతో పంటలను కాపాడుకోడానికి రైతులు రోడ్డుపై నీరు పడుతున్నారు. ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి నుంచి సుర్బిర్యాల్, ఫత్తేపూర్ గ్రామాల మీదుగా బాల్కొండ మండలం చిట్టాపూర్ 44వ నంబరు జాతీయ రహదారి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం డిసెంబర్‌లో రూ.13 కోట్లు మంజూరయ్యాయి. దీంతో పనులు ప్రారంభించారు. వారం రోజుల్లో చిట్టాపూర్ జాతీయ రహదారి నుంచి ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ వరకు 3 కిలోమీటర్ల మేరా హుటాహుటిన మెటలింగ్ చేసి వదిలి పెట్టారు. ఎన్నికల కోసం తాత్కాలింగా నిలిపి వేసిన పనులు ఇప్పటి వరకు తిరిగి మొదలు కాలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలతో పాటు రోడ్డుకు ఇరువైపుల పంటలు వేసుకున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

రోడ్డు నిర్మాణ దశలో ఉండడంతో వాహనాల రాకపోకల కారణంగా వచ్చే దుమ్ము, దూళీతో కాలుష్యం నెలకొంది. దీంతో మూడు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా సాగు చేస్తున్న జొన్న పంట దుమ్ము కారణంగా విత్తనం అభివృద్ధి చెందడం లేదని రైతులు వాపోతున్నారు. పంటను కాపాడుకోవడానికి దుమ్ము లేవకుండా రైతులు రోడ్డుపై నిత్యం నీరు పడుతున్నారు. ఎప్పుడు రోడ్డును తడిగా ఉంచుతూ అవస్థలు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దిగుబడి తగ్గే అవకాశం



పనులు నిలిచిపోవడంతో దుమ్ము లేస్తోంది. దీంతో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉంది. విత్తనం అభివృద్ధి చెందడం లేదు. దుమ్ము లేవకుండా రోడ్డును తడిగా ఉంచడానికి నిత్యం తిప్పలు పడుతున్నాం. పాలకులు, అధికారులు స్పందించి రోడ్డు త్వరగా పూర్తయ్యేలా చూడాలి. – జక్రాన్‌పల్లి జగదీశ్‌రెడ్డి, రైతు, ఫత్తేపూర్

త్వరగా పూర్తయ్యేలా చూస్తాం

రోడ్డు పనులను త్వరగా పూర్తయ్యేలా చూస్తాం. మెటలింగ్ వేసిన మూడు కిలో మీటర్ల మేర తారు వేసి మిగతా ఐదు కిలో మీటర్ల పనులను ప్రారంభిస్తాం. ఒకేసారి 8 కిలో మీటర్ల మేర మెటలింగ్ పనులు చేపడితే ప్రయాణానికి ప్రజలు ఇబ్బందులు పడుతారు.

– నాందేవ్, డీఈ, ఆర్‌అండ్‌బీ, ఆర్మూర్

వ్యవసాయ పరికరాల పంపిణీ

మోర్తాడ్: ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోర్తాడ్‌లో మహిళా సంఘాలకు ఆధునిక వ్యవసాయ పరికరాలను శుక్రవారం పంపిణీ చేశారు. రూ.20లక్షల విలువ చేసే రోటవేటర్లు, వరి నాటు యంత్రాలు, రసాయనాలను పిచి కారి చేసే స్ప్రేయర్లు అందజేశారు. ఏడీఏ మల్ల య్య, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సుజాత, ఫౌండేషన్ ప్రతినిధులు అఖి ల, రాజేష్, చింత శ్రీనివాస్, మధు, సాయి, హరీష్, మహేందర్ పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక





నారాయణ పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు.. క్షత్రియ పాఠశాలలో..

పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ నారాయణ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు హెచ్‌ఎం రజని కుమారి శుక్రవారం తెలిపారు. మామిడిపల్లిలో గురువారం నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన శిశ్రుత, శృతిక ఉత్తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయి పోటీలు ఎంపికై నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం శివాజి, పీఈటీలు రజిత, మోహన్ అభినందించారు.

ఆర్మూర్‌టౌన్: క్షత్రియ పాఠశాల చేపూర్ ఏడుగురు విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సింహ స్వామి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు నమ్రత, ప్రీతిక, హరిణి, శ్రీనిధి, లితిక్ష, హరిణి, శ్రుతికను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. పీఈటీలు సాయినాథ్, అనూష, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంట రక్షణకు పాట్లు



బాల్కొండ: మక్క, జొన్న పంటలను అడవి పందుల భారీ నుంచి కాపాడుకోవడానికి రైతులు అనేక పాట్లు పడుతున్నారు. బాల్కొండ మండలం బోదేపల్లి గ్రామానికి చెందిన వనిత తన మక్క పంట చుట్టూ పాత చీరలు, ప్లాస్టిక్ కవర్లు కట్టింది.

దూపల్లి విండో చైర్మన్‌పై అవిశ్వాసం!

రెంజల్: మండలంలోని దూపల్లి విండో చైర్మన్ భూంరెడ్డిపై అవిశ్వాసానికి కొందరు డైరెక్టర్లు పావులు కదుపుతున్నారు. విండో పరిధిలోని దూపల్లి, దండిగుట్ట, వీరన్నగుట్ట, కళ్యాపూర్, కూనేపల్లి, బాగేపల్లి, కిసాన్‌తండా గ్రామాలతో పాటు ఎడపల్లి మండలం పోచారం, జైతాపూర్ గ్రామాల రైతులు సభ్యత్వం కలిగి ఉండగా ఆయా గ్రామాల్లో 12 మంది డైరెక్టర్లు ఉన్నారు. దూపల్లికి చెందిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూంరెడ్డిని డైరెక్టర్లు చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాల్సి ఉండగా దూపల్లి, కళ్యాపూర్ గ్రామాలకు చెందిన డైరెక్టర్లు పోటీపడ్డారు. రాజకీయ ఒత్తిళ్లతో అధికారులు అప్పట్లో వైస్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేశారు. మూడున్నర ఏళ్లు దగ్గర పడుతున్నా ఎన్నిక నిర్వహించకపోవడంతో చైర్మన్ ఒక్కరే నెట్టుకువస్తున్నారు. ఇటీవల మారిన రాజకీయ పరిణామాల దృష్ట్యా చైర్మన్‌ను గద్దె దింపేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల డైరెక్టర్లు యత్నిస్తున్నట్లు సమాచారం. అవసరమైతే డైరెక్టర్‌లను క్యాంపుకు తరలించేందుకు చైర్మన్ పదవిని ఆశిస్తున్న డైరెక్టర్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది.

పిండి గిర్నీలకు పెరిగిన గిరాకీ




నవీపేట: సంక్రాంతి పండుగ అంటే పిండి వంటలకు ప్రాధాన్యమిస్తారు. దీంతో గ్రామాల్లో పిండిగిర్నీలకు గిరాకీ పెరిగింది. అప్పాలు, సకినాలు చేసుకోడానికి ప్రజలు పిండి పట్టించుకుంటున్నారు. దీంతో రెండు రోజులుగా పిండిగిర్నీలు కళకళలాడుతున్నాయి.

కనీస పెన్షన్ అందించాలి



నిజామాబాద్ సిటీ: తమకు కనీస పెన్షన్, డీఏ, మెడికల్ సౌకర్యం కల్పించాలని పెన్షనర్లు డిమాండ్ చేశారు. పెన్షనర్ల తరపున ఢిల్లీలో అశోక్ రావత్ చేస్తున్న ధర్నాకు సంఘీభావంగా వారు శుక్రవారం నిజామాబాద్‌లో పీఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్ గణేష్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. పెన్షనర్లు మాట్లాడుతూ.. మినిమం పెన్షన్ రూ.7500, డీఏ, మెడికల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆనంద్, రాపల్లి సత్యనారాయణ, డిఎస్‌డి రాజు, పోశెట్టి, శంకర్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – హనుమాన్(తెలుగు)- 09.05, 12.25, 6.50, 10.10
మేరీ క్రిస్మస్(తెలుగు) 3.45
స్క్రీన్-2 – గుంటూరు కారం (తెలుగు)- 08.25, 11.45, 6.40, 10.00
సలార్ (తెలుగు) - 3.05
స్క్రీన్-3 – గుంటూరు కారం (తెలుగు)- 09.10, 12.30, 3.50, 7.10, 10.30
స్క్రీన్-4 – సైంధవ్ (తెలుగు)- 10.20, 1.20, 3.20, 7.20, 10.20

పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలు

బోధన్‌టౌన్/బాల్కొండ: బోధన్‌లోని విజయ సాయి పాఠశాల, ముప్కాల్‌లోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ముగ్గులు వేసి రంగులు అద్దారు. గంగిరెద్దులు, హరిదాసు వేషధారణలో ఆకట్టుకున్నారు. విజయసాయి పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, కౌన్సిలర్ అంకు సంధ్యాదాము, రమా డాలియా, పీఆర్‌వో ఐఆర్ చక్రవర్తి పాల్గొన్నారు.



బోధన్‌లోని విజయ సాయి పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు



ముప్కాల్‌లోని సరస్వతి శిశు మందిర్‌లో వివిధ వేషధారణలో విద్యార్థులు

రామాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని 15వ వార్డులో గల రామాలయంలో ధనుర్మాసం సందర్భంగా వెంకటేశ్వరచారి ఆధ్వర్యంలో గోదాదేవి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 14న గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గంగమోహన్ చక్రు, గుద్దేటి రమేష్, కొక్కుల లింగం, లింబాగిరి స్వామి, శ్రీను, ఆనంద్, సాయి, నర్సయ్య పాల్గొన్నారు.